## కార్మికుల పక్షపాతి సీఎం కేసీఆర్



రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి చైర్మన్ పి.నారాయణను సన్మానిస్తున్న యూనియన్ నాయకులు

చిక్కడపల్లి, అక్టోబర్ 18 : వివిధ రంగాల్లో పనిచేస్తున్న కార్మిక, ఉద్యోగుల వేతనాలు పెంచిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందని, ఆయన కార్మికుల పక్షపాతి అని రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి చైర్మన్ పి.నారాయణ అన్నారు. వాటర్‌బోర్డు కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్, ఉద్యోగులకు జీవో నెం 14, 60 ద్వారా వేతనాలు అమలైన సందర్భంగా ఆ సంఘం (బీఆర్‌టీయూ అనుబంధం) ప్రధాన కార్యదర్శి కిరణ్‌కుమార్ ఆధ్వర్యంలో గురువారం పి.నారాయణను మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పి.నారాయణ మాట్లాడుతూ కార్మిక, ఉద్యోగుల న్యాయమైన సమస్యలు పరిష్కరించడంలో సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్‌లు ముందుంటారని అన్నారు. రెండు నెలలుగా 4000 మంది కార్మికులకు పెంచిన వేతనాలు రావడంతో వారంతా సంతోషంగా ఉన్నారని తెలిపారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు బాల్‌రాజ్, శ్రీనివాస్‌రెడ్డి, సంతోష్, బాలకృష్ణారెడ్డి, నరేశ్, బాబు, కుమార్, మూర్తి, బాల్‌రాజ్, నరేందర్, కమలాకర్, అనిల్, మహేశ్‌రెడ్డి, హరీశ్, రవి తదితరులు పాల్గొన్నారు.

## బతుకమ్మ సంబురాలు



చిక్కడపల్లిలోని ఓ కళాశాలలో బుధవారం బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ శ్రావణ్‌కుమార్, విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

– చిక్కడపల్లి,అక్టోబర్18

## ఇద్దరికి జైలుశిక్ష

కవాడిగూడ, అక్టోబర్ 18: పెట్టీ కేసులో ఇద్దరికి సికింద్రాబాద్ 13 స్పెషల్ ఎంఎం కోర్టు జైలు శిక్ష విధించినట్లు దోమలగూడ పోలీసులు బుధవారం విలేకరులకు తెలిపారు. ఇన్‌స్పెక్టర్ దొంతిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి తెలిపిన వివరాలు.. దోమలగూడకు చెందిన పి. సాయితేజ(18), మహేశ్వరం శివకుమార్(21)లను పెట్టీ కేసులో పోలీసులు అరెస్టు చేసి సికింద్రాబాద్ 13 స్పెషల్ ఎంఎం కోర్టులో హాజరు పరిచారు. సాయితేజకు 10 రోజులు, మహేశ్వరం శివకుమార్‌కు కోర్టు 7 రోజుల పాటు జైలుశిక్ష విధించినట్లు ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి వెల్లడించారు.

## నేడు విద్యుత్ మరమ్మతులు

ముషీరాబాద్, అక్టోబర్ 18: టీఎస్‌ఎస్‌పీడీసీ ఆజామాబాద్ డివిజన్ 11కేవీ ప్రేమ్‌నగర్ ఫీడర్ పరిధిలో విద్యుత్ లైన్ల మరమ్మతుల కారణంగా గురువారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఆజామాబాద్ డివిజన్ ఏడీఈ ఎం.విజయభాస్కర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10.30 నుంచి ఒంటి గంట వరకు పటేల్‌నగర్ చౌరస్తా, సుందర్ బౌలి, ప్రేమ్‌నగర్ పరిసర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తారు.

## ప్రజా సమస్యల పరిష్కారం



చిక్కడపల్లి,అక్టోబర్ 18 : ఎమ్మెల్యే ముఠా గోపాల్ ప్రతి సమస్యను పరిష్కరిస్తున్నారని బీఆర్‌ఎస్ రాంగనర్ డివిజన్ అధ్యక్షుడు రావుల మోజస్ అన్నారు. బాగ్‌లింగంపల్లి సూర్యనగర్ బస్తీలో లారీ అదుపు తప్పి చెట్టును ఢీకొట్టడంతో చెట్టు విద్యుత్ హైటెన్షన్ వైర్లపై పడి విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగిందని తెలిపారు. విషయాన్ని ఎమ్మెల్యే ముఠా గోపాల్ దృష్టికి తీసుకెళ్లడంతో ఆయన అధికారులకు అదేశించారని దీంతో యుద్ధ ప్రతిపాదికన సమస్యను పరిష్కరించారని తెలిపారు. బీఆర్‌ఎస్ డివిజన్ ప్రధాన కార్యదర్శి మన్నే దామోదర్‌రెడ్డి, హౌస్‌ఫెడ్ డైరెక్టర్, పార్టీ నాయకుడు కిషన్‌రావు, జనార్దన్, మురళీ, స్థానికులు పాల్గొన్నారు.

# దశాబ్దాల నాటి సమస్యలను పరిష్కరించాం..

**• గల్లీల్లో చేపట్టిన అభివృద్ధి ప్రజల కళ్ల ముందుంది.. • ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్**

ముషీరాబాద్, అక్టోబర్ 18: దశాబ్దాలుగా పరిష్కారానికి నోచుకొని సమస్యలను పరిష్కరించిన ఘనత బీఆర్‌ఎస్ ప్రభుత్వానిదేనని ముషీరాబాద్ బీఆర్‌ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే ముఠా గోపాల్ అన్నారు. బుధవారం రాంనగర్ డివిజన్ హరినగర్‌లో మాజీ కార్పొరేటర్ వి.శ్రీనివాస్‌రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులతో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గత ఐదేళ్లలో వందల కోట్లతో గల్లీ గల్లీలో అనేక అభివృద్ధి పనులు చేపట్టామని, కల్లబొల్లి మాటలు చెప్పే నాయకుల మాటలు నమ్మకుండా అభివృద్ధికి పట్టం కట్టాలని ప్రజలను కోరారు. మూడు దశాబ్దాలుగా పరిష్కారానికి నోచుకోని ఆదర్శనగర్, లలితానగర్ డ్రైనేజీ సమస్యలను పరిష్కరించిన ఘనత తనదేనన్నారు. హైటెన్షన్ విద్యుత్‌లైన్ల మార్పు, నాలాలకు ఇరువైపులా రక్షణ వలయాల ఏర్పాటు, సీసీ రోడ్లు నిర్మించామన్నారు. ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా రూ. 420 కోట్లతో స్టీల్ బ్రిడ్జి నిర్మాణం, వీడీసీసీ రోడ్లు, తాగునీటి పైపులైన్, విద్యుత్ స్తంభాల మార్పు వంటి పనులు చేపట్టినట్లు తెలిపారు. పార్టీ కోసం కష్టపడి పని చేసే కార్యకర్తలకు తగిన గౌరవం ఇస్తామన్నారు. ప్రతి కార్యకర్త అంకితభావంతో పని చేయాలని సూచించారు. మాజీ మంత్రి నాయిని నర్సింహారెడ్డి పేదలకు చేసిన సేవలు, తెలంగాణ ఉద్యమంలో పోషించిన పాత్ర మరువలేనిదన్నారు.




సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్‌ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే ముఠా గోపాల్

### సమన్వయంతో పని చేద్దాం.. వీఎస్‌ఆర్

మాజీ కార్పొరేటర్ వి.శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ విభేదాలకు తావులేకుండా అందరినీ కలుపుకు వెళ్లాలని, తద్వారా ఎన్నికల్లో భారీ మెజారిటీ సాధిస్తామన్నారు. సోషల్ మీడియాలో సాగుతున్న తప్పుడు ప్రచారాలను నమ్మవద్దని, జాగ్రత్తగా ఉండాలని, గ్రూప్‌లను ప్రోత్సహించవద్దని పేర్కొన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి ఎక్కడా జరగడం లేదని, కాంగ్రెస్ బీఆర్‌ఎస్ పథకాలను కాపీ కొట్టిందని ఆరోపించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు ముఠా జయసింహ, రేషం మల్లేశ్, సిరిగిరి శ్యామ్, భిక్షపతి యాదవ్, కల్వ గోపి, వెంకటేశ్వరరావు, రోహిత్, రావులపాటి మోజస్, వి.సుధాకర్‌గుప్తా, ముచ్చకుర్తి ప్రభాకర్, నేత శ్రీనివాస్, దామోదర్‌రెడ్డి, బాల్‌రాజ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత



దుర్గా ప్రసాద్ స్వామివారితో ఎమ్మెల్యే ముఠా గోపాల్ తదితరులు

చిక్కడపల్లి, అక్టోబర్17 : ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని అఖిల భారత హనుమాన్ దీక్షా పీఠాధిపతి దుర్గాప్రసాద్ స్వామి అన్నారు. టీటీడీ, హనుమాన్ దీక్షా పీఠం సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కోటి హనుమాన్ చాలీసా పారాయణ మహాయజ్ఞం ప్రచార రథం బుధవారం సాయంత్రం చిక్కడపల్లి ఆంజనేయ స్వామి ఆలయానికి చేరుకుంది. ఈ సందర్భంగా దుర్గాప్రసాద్ స్వామి ఆధ్వర్యంలో నిర్వహించిన పూజలకు ఎమ్మెల్యే ముఠా గోపాల్ హాజరయ్యారు. ప్రసాద్‌స్వామి ఎమ్మెల్యేను ఆశీర్వదించి ఉపన్యాసం చేశారు. దేవాలయ కార్యనిర్వహణాధికారి మాచర్ల దేవనాథం, ఆలయ పునర్నిర్మాణ కమిటీ చైర్మన్ బాసాని పద్మ కార్యక్రమాలను పర్యవేక్షించారు. కమిటీ సభ్యులు డాక్టర్ జీకే రమణ, గణేశ్, అర్చకులు కృష్ణమూర్తి, లక్ష్మీపతిశర్మ, వెంకటాద్రి, ఎన్‌బీ వీఎస్ ఆచార్యులు, బీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## వైభవంగా దేవీ నవరాత్రోత్సవాలు

కవాడిగూడ/చిక్కడపల్లి, అక్టోబర్ 18: కవాడిగూడ, భోలక్‌పూర్ డివిజన్‌లో దేవీ నవరాత్రోత్సవాలను బుధవారం వైభవంగా జరిగాయి. కవాడిగూడ లోయర్ ట్యాంక్‌బండ్‌లోని కనకాల కట్టమైసమ్మ ఆలయం, భోలక్‌పూర్‌లోని మహంకాళి, భావానీ శంకర్ దేవాలయాల్లో అమ్మవారు గాయిత్రీ దేవీ అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. కట్టమైసమ్మ దేవాలయం వ్యవస్థాపక చైర్మన్ గౌతమ్ కుమార్ పటేల్ ఆధ్వర్యంలో, పూజారులు సాత్విక్ శర్మ, రాజేశ్‌శర్మ హోమం నిర్వహించారు. దోమలగూడ సూరజ్‌నగర్‌లో శివాజీ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గామాత అమ్మవారు విగ్రహానికి బీఆర్‌ఎస్ గ్రేటర్ సీనియర్ నాయకుడు ఎమ్మెన్ శ్రీనివాస్ రావు హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. సోసియేషన్ సభ్యులు గిరీష్, సన్ని, తేజ, సుదర్శన్, సునిత, రేణుక తదితరులు పాల్గొన్నారు.



సూరజ్‌నగర్‌లో అమ్మవారికి పూజలు చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకుడు ఎమ్మెన్ శ్రీనివాస్‌రావు



ఆంజనేయస్వామి ఆలయంలో గాయత్రిదేవీగా దర్శనమిచ్చిన అమ్మవారు, పూజలు చేసిన చిన్నారులు

**చిక్కడపల్లి ఆంజనేయస్వామి ఆలయంలో..**

నగరంలో ప్రసిద్ధిగాంచిన చిక్కడపల్లి వివేక్‌నగర్ ఆంజనేయ స్వామి ఆలయం ప్రాంగణంలోని శ్రీ భువనేశ్వరీదేవి(పార్వతీదేవి)అమ్మవారుబుధవారం గాయత్రిదేవీగా దర్శనం ఇచ్చారు. భక్తులు పెద్ద సంఖ్యలో అమ్మవారిని దర్శించుకున్నారు. దేవాలయం కార్యనిర్వహణాధికారి మాచర్ల దేవనాథం, ఆలయ పునర్‌నిర్మాణ కమిటీ చైర్మన్ బాసాని పద్మలు ఆచార్యులు సిబ్బంది పాల్గొన్నారు.

నేతాజీ ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చిక్కడపల్లి వేంకటేశ్వర స్వామి ఆలయ వీధిలో ఏర్పాటు చేసిన అమ్మవారి మండపంలో పూజలు వైభవంగా జరుగుతున్నాయి. లలితాదేవిగా అమ్మవారు దర్శనం ఇచ్చారు. కందూరి కృష్ణ, మాజీ కార్పొరేటర్ బాల్‌రాజ్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్‌ఎస్‌కు మద్దతుగా జాగృతి ప్రచారం

**భారత జాగృతి నియోజకవర్గ కన్వీనర్ మనోజ్‌కుమార్**



ముషీరాబాద్, అక్టోబర్ 18: కులాలు, మతాల పేరిట దిగజారుడు రాజకీయాలు చేస్తూ అలవికాని హామీలిస్తూ తెలంగాణ ప్రజలను మోసగిస్తున్న కాంగ్రెస్, బీజేపీలకు ఓటు ద్వారా తగిన గుణపాఠం చెప్పాలని భారత జాగృతి ముషీరాబాద్ నియోజకవర్గ కన్వీనర్ పరకాల మనోజ్ కుమార్ అన్నారు. బీఆర్‌ఎస్ అభ్యర్థుల గెలుపు కోసం భారత జాగృతి తరపున విస్తృత ప్రచారం చేయనున్నట్లు తెలిపారు. బుధవారం రాంనగర్ డివిజన్ కమిటీ సమావేశం అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో ముషీరాబాద్ నియోజకవర్గంలో చేసిన అభివృద్ధే పార్టీ అభ్యర్థి ముఠా గోపాల్‌కు భారీ మెజారిటీని కట్టబెడుతుందని ధీమా వ్యక్తం చేశారు. సీఎం కేసీఆర్ చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలు ఎప్పటికీ మరిచిపోరని అన్నారు. ఎన్నికల్లో భారత జాగృతి తరపున బీఆర్‌ఎస్ అభ్యర్థి గెలుపునకు విస్తృత ప్రచారం చేయనున్నట్లు చెప్పారు.

## ప్రజాసమస్యల పరిష్కారమే ధ్యేయం

**• ధర్మ సమాజ్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ముత్యాల రాజేశ్**



సమావేశంలో మాట్లాడుతున్న ముత్యాల రాజేశ్

కవాడిగూడ, అక్టోబర్ 18: ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తానని ధర్మ సమాజ్ పార్టీ ముషీరాబాద్ ఎమ్మెల్యే అభ్యర్థి ముత్యాల రాజేశ్ అన్నారు. బుధవారం లోయర్ ట్యాంక్‌బండ్‌లోని అంబేద్కర్ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు విశారదన్ మహరాజ్ 53 మంది ఎమ్మెల్యే అభ్యర్థులతో తొలి జాబితా ప్రకటించారని, ముషీరాబాద్ ఎమ్మెల్యే అభ్యర్థిగా తనకు సీటు ఖరారు చేసినట్లు చెప్పారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీల అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ధర్మ సమాజ్ పార్టీ టార్చిలైట్ గుర్తుతో పోటీ చేస్తున్నట్లు తెలిపారు. సమావేశంలో ధర్మ సమాజ్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి గుడపర్తి సంతోష్‌మహరాజ్, ప్రచార కమిటీ సభ్యులు కిరణ్ కుమార్ మహరాజ్, జి. సాయిగోపాల్, పి. నర్సింగరావు, నవీన్ గౌడ్, బీ. నర్సింగ్‌రావు తదితరులు పాల్గొన్నారు.